nipuna
Every Wednesday Free Supplement
05.
27 మార్చి 2024
పేజీలు 8



## భద్రతా దినోత్సవం

జాతీయ భద్రతా దినోత్సవాన్ని మార్చి 4న నిర్వహించారు. వివిధ రంగాల్లో వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు ఏటా ఈ రోజును నిర్వహిస్తున్నారు. 1972, మార్చి 4న నేషనల్ సేఫ్టీ కౌన్సిల్‌ను స్థాపించారు. దీనికి గుర్తుగా మార్చి 4న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది థీమ్ 'సేఫ్టీ ఫర్ ఏ సస్టెయినబుల్ ఫ్యూచర్ (సుస్థిర భవిష్యత్తు కోసం భద్రత)'. అదేవిధంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా 174వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మార్చి 4న నిర్వహించారు.

# ఉన్నత విద్య చదువుదామా.. ఉద్యోగం వైపు వెళదామా!

**ఏడాది కష్టపడి చదివాం.. పరీక్షలు రాశాం.. హమ్మయ్య రిలాక్స్ తీసుకుందాం అని అనుకుంటారు.. కానీ అలా రిలాక్స్ అవుతూనే తర్వాత ఏం చేద్దాం అని ఆలోచించాలి.. డిగ్రీ తర్వాత అనేక కోర్సులు ఉన్నాయి. అందులో మన అభిరుచులకు తగ్గట్టు ఏది ఎంచుకుంటే బాగుంటుందో తెలుసుకోవాలి. ఉన్నత విద్య చదువుదామా.. ఉద్యోగం వైపు వెళ్దామా.. అని ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి. ఎందుకంటే ఈ పోటీ ప్రపంచంలో మనం తీసుకునే నిర్ణయం మీదనే మన భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.. డిగ్రీ తర్వాత ఏ కోర్సులున్నాయో, డిగ్రీ అర్హతతో ఏ ఉద్యోగాలున్నాయో తెలుసుకుందాం..**



### డిగ్రీ తర్వాత కెరీర్

- చాలామంది ఇంటర్ తర్వాత డిగ్రీ, తర్వాత పీజీ ఇలా చదువుకుంటూ వెళ్తారు. కానీ సమాంతరంగా పోటీ పరీక్షలపై శ్రద్ధ పెడితే ఇంటర్ తర్వాతనో, డిగ్రీ తర్వాతనో కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించవచ్చు.

### కోర్సులు-అవకాశాలు

- B.A. వారికి
- B.Ed. (రెండు సంవత్సరాల కోర్సు)
- B.P.Ed. (ఒక సంవత్సరం కోర్సు)
- Lawcet 3 సంవత్సరాల LLB
- PG (రెండేండ్ల కోర్సు): ఇందులో విద్యార్థి కోరిక మేరకు డిగ్రీలో ఉన్న ఆప్షనల్స్ లేదా లాంగ్వేజెస్‌కి అనుగుణంగా కోర్సులను ఎంచుకోవచ్చు. అవి..
- MA హిస్టరీ, MA తెలుగు
- MA (EngLitt), MA Sociology
- M.A. ఎకనామిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఫిలాసఫీ, లైబ్రరీ సైన్స్ మొదలైన కోర్సులు చేయవచ్చు. అలాగే ప్రభుత్వం లేదా ఆయా యూనివర్సిటీలు ఏదైనా విద్యా విధానపరమైన మార్పులు, చేర్పులు చేస్తే కొత్త కోర్సులు కూడా చేసే వెసులుబాటు ఉంటుంది.

B.Com వారికి

- B.Com జనరల్ కోర్సు
- B.Com కంప్యూటర్స్
- I.CET Entrance ద్వారా MBA రెండు సంవత్సరాల కోర్సులో చేరవచ్చు. ఈ కోర్సు చదివిన వారికి బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాల్లో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయి.
- M.A. తెలుగు
- M.A. ఇంగ్లిష్
- B.Ed (రెండేండ్లు)
- B.P.Ed. (ఒక సంవత్సరం)
- Lawcet 3 సంవత్సరాల LLB
- వివిధ యూనివర్సిటీలు అర్హతల ఆధారంగా P.G., ఇతర కోర్సుల్లో చేరే అవకాశం కల్పిస్తున్నాయి. దీని కోసం విశ్వ విద్యాలయాల నోటిఫికేషన్ లేదా హెల్ప్‌లైన్ నంబర్ లేదా వెబ్‌సైట్లను పరిశీలించవచ్చు.

B.Sc వారికి

- B.Ed (రెండేండ్లు)
- B.P.Ed (ఒక సంవత్సరం)
- Lawcet ద్వారా LLB
- I CET ప్రవేశ పరీక్ష ద్వారా M.B.A., MCA చేయవచ్చు. M.Sc.
- ఇందులో కింది స్పెషలైజేషన్‌తో పీజీ చేయవచ్చు.
- M.Sc Maths
- M.Sc Physics
- M.Sc Chemistry
- M.Sc Botany
- M.Sc Zoology
- M.Sc Micro Biology
- M.Sc Bio-Technology
- M.Sc Bio-Chemistry
- M.Sc Computer Science
- M.Sc Geography
- M.Sc Statistics
- పైవే కాకుండా కింది వాటిని కూడా చదవచ్చు.
- Journalism
- Library Science
- Geo Physics
- M.A. (Telugu)
- M.A. (English)

### డిగ్రీ అర్హతతో రాష్ట్రస్థాయి ఉద్యోగావకాశాలు

1) గ్రూప్-1  2) గ్రూప్-2
3) గ్రూప్-3
4) D.A.O. (Divisional Accounts Officer)
5) S.I. Sub Inspector of Police (Civil) (Armed)
6) FRO (Forest Range Officer's)
7) Panchayath Raj Secretary

- పై ఉద్యోగాలకు సంబంధించిన సిలబస్, ప్రశ్నప్రత్రాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ సైట్‌లో, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు మార్కెట్లో అందుబాటులో ఉంటాయి.
- ఇవి రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటి పరీక్షల ద్వారా మెరిట్, రోస్టర్ ఆధారంగా భర్తీ చేస్తారు.

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు

- కేంద్రప్రభుత్వంలోని వివిధ శాఖల్లో లక్షలాది ఉద్యోగవకాశాలు ఉన్నాయి. ఆయా శాఖల్లో ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి కేంద్రం పలు సంస్థలను ఏర్పాటు చేసింది. వాటిలో ప్రముఖమైనవి.. యూపీఎస్సీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకింగ్ రంగం కోసం ఐబీపీఎస్ వీటితో పాటు త్రివిధ దళాల్లో పోస్టుల భర్తీకి ప్రత్యేక విభాగాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్, రక్షణ శాఖ పరిధిలోని డీఆర్‌డీవో, ఇస్రో వంటి సంస్థలు ప్రత్యేకంగా నియామకాలను చేపడుతుంటాయి.

### యూపీఎస్సీ

- కేంద్రంలోని అత్యున్నత సర్వీసుల భర్తీ కోసం ఏర్పాటు చేసిన సంస్థ ఇది. ఈ సంస్థ ఏటా క్యాలెండర్ విడుదల చేసి నియామకాలను చేపడుతుంది. వాటిలో ముఖ్యమైన వాటి గురించి తెలుసుకుందాం...
- సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్. దీని ద్వారా ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ వంటి గ్రూప్ ఏ పోస్టులతోపాటు కొన్ని కేంద్ర పాలిత ప్రాంతాల్లో గ్రూప్ బీ పోస్టులను కూడా సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ ద్వారా భర్తీ చేస్తారు.
- ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామ్. దీన్ని కూడా ఏటా సివిల్స్ ప్రిలిమ్స్‌తో నిర్వహించి తర్వాత మెయిన్స్, ఇంటర్వ్యూలను ప్రత్యేకంగా నిర్వహిస్తారు.
- కేంద్రం పరిధిలోని వివిధ దళాలు అంటే బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఎస్ఎస్‌బీ ఐటీబీపీ, ఎస్ఎస్‌బీల్లో అసిస్టెంట్ కమాండెంట్ పోస్టుల భర్తీ కోసం యూపీఎస్సీ సీఏపీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఎగ్జామినేషన్‌ను నిర్వహిస్తుంది. దీనికి అర్హత డిగ్రీతోపాటు నిర్దేశిత శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.
- త్రివిధ దళాల్లో పలు రకాల పోస్టుల భర్తీకి ఎన్‌డీఏ&ఎన్ఏ ఎగ్జామ్‌ను ఏటా రెండు సార్లు నిర్వహిస్తుంది. దీనికి అర్హత కేవలం ఇంటర్, ఇంటర్ (ఎంపీసీ) ఉత్తీర్ణతతో పాటు నిర్దేశిత శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. ఈ ఎగ్జామ్ ద్వారా ఎంపికైన వారికి ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లో లెఫ్టినెంట్, సబ్ లెఫ్టినెంట్, ఫ్లయింగ్ ఆఫీసర్ హోదాలో ఉద్యోగావకాశాలు లభిస్తాయి.
- ఇండియన్ ఎకనమిక్ సర్వీస్/ ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ ఎగ్జామ్‌ను ఏటా యూపీఎస్సీ నిర్వహిస్తుంది.
- ఇంజినీరింగ్ చేసిన వారికి ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌ను యూపీఎస్సీ నిర్వహిస్తుంది.
- కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ పరీక్ష ద్వారా మెడికల్ పోస్టులను భర్తీ చేస్తుంది.
- జియాలజీ సబ్జెక్టు చదివిన వారు యూపీఎస్సీ ఏటా నిర్వహించే కంబైన్డ్ జియాసైంటిస్ట్ పరీక్ష ద్వారా మంచి ఉద్యోగాలను పొందవచ్చు.

### స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ)

- కేంద్రంలోని ఉన్నత స్థాయి పోస్టులను యూపీఎస్సీ భర్తీ చేస్తుండగా దాని తర్వాత కేడర్ పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఏటా క్యాలెండర్ విడుదల చేసి పలు రకాల ఉద్యోగాలను భర్తీ చేస్తుంది. వాటిలో ప్రధానంగా...
- సెలక్షన్ పోస్ట్ ఎగ్జామినేషన్ ఫేజ్-XII
- ఢిల్లీ పోలీస్, సీఏపీఎఫ్‌ల్లో ఎస్ఐ పోస్టులు
- జేఈ (సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ క్వాంటిటేటీవ్ సర్వేయింగ్ అండ్ కాంట్రాక్ట్) ఎగ్జామినేషన్
- సీహెచ్ఎస్ఎల్ (10+2) ద్వారా ఏటా పలు రకాల పోస్టులను భర్తీ చేస్తారు
- ఎంటీఎస్ (నాన్ టెక్నికల్) స్టాఫ్ ఎగ్జామ్
- కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ ఎగ్జామ్
- స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ సీ, డీ) ఎగ్జామ్
- జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, జూనియర్ ట్రాన్స్‌లేటర్, సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ పోస్టుల భర్తీని ఎస్ఎస్‌సీ చేపడుతుంది
- సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్, ఎన్ఐఏ, ఎస్ఎస్ఎఫ్, రైఫిల్‌మ్యాన్ (జీడీ), అస్సాం రైఫిల్స్‌లో జనరల్ డ్యూటీ కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను ఎస్ఎస్‌సీ నిర్వహిస్తుంది.
- ఇంటర్, డిగ్రీతో పలు రకాలైన ఉద్యోగాలను ఎస్ఎస్‌సీ నిర్వహిస్తుంది

### బ్యాంకింగ్ ఉద్యోగాలు

- దేశవ్యాప్తంగా ఉన్న పలు ప్రభుత్వ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల్లో క్లరికల్, పీవో, స్పెషలిస్ట్ పోస్టుల భర్తీ ప్రక్రియను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్) ఏటా నిర్వహిస్తుంది.
- దేశంలోని అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) క్లర్క్, పీవో, స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీ ప్రక్రియను సొంతంగా నిర్వహించుకుంటుంది. దీనికోసం ఏటా నోటిఫికేషన్లను విడుదల చేస్తుంది.
- ఆర్‌బీఐ ఏటా పలు రకాలైన పోస్టుల భర్తీకి ప్రత్యేకంగా నోటిఫికేషన్లను విడుదల చేస్తుంది
- డిగ్రీ, ఇంజినీరింగ్, సీఏ తదితర అర్హతలు కలిగిన వారు ఈ బ్యాంకింగ్ కొలువులకు అర్హులు
- ఐడీబీఐ, ఐసీఐసీఐ వంటి కొన్ని బ్యాంకులు ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఏడాది కోర్సును నిర్వహించి దాన్ని విజయవంతంగా పూర్తిచేసిన వారికి ఆయా బ్యాంకుల్లో కొలువులను ఇస్తున్నాయి.
- పోస్టల్ శాఖ కూడా ఏటా వేలాది పోస్టుల భర్తీ ప్రక్రియను చేపడుతుంది. పదోతరగతి నుంచి డిగ్రీ చేసిన వారి వరకు ఈ పోస్టులకు అర్హులు.

### రైల్వేల్లో..

- దేశంలో అతి ఎక్కువ ఉద్యోగులను కలిగిన సంస్థల్లో రైల్వే శాఖ ఒకటి. దీనిలో పదోతరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, ఇంజినీరింగ్ సంబంధించిన ఉద్యోగావకాశాలు ఉంటాయి. వీటికోసం రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ), ఆర్ఆర్‌సీలు పరీక్షలను నిర్వహిస్తాయి.
- వీటిలో టెక్నికల్, నాన్ టెక్నికల్, లోకో పైలట్ తదితర పోస్టులు ఉంటాయి.

### పీఎస్‌యూల్లో...

- దేశంలోని పలు పీఎస్‌యూ (పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్) సంస్థలు, మహారత్న, మినిరత్న, నవతర్న కంపెనీల్లో అనేక రకాలైన పోస్టులను ఏటా భర్తీ చేస్తారు. వీటితోపాటు డీఆర్‌డీవో, ఇస్రో, బెల్, బీహెచ్ఈఎల్, ఈసీఐఎల్, ఎన్ఆర్ఎస్‌సీ, హెచ్ఏఎల్, టీఐఎఫ్ఆర్ తదితర అనేక సంస్థలు ఏటా వేలాది కొలువులను భర్తీ చేస్తుంటాయి.

### సాఫ్ట్‌వేర్ రంగంలో...

- దేశంలో అత్యధికంగా ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలను అందించే రంగం సాఫ్ట్‌వేర్/ఐటీ రంగం. దీనిలో ఏటా లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు లభిస్తుంటాయి.
- బీఈ/బీటెక్, ఎంఈ/ఎంటెక్, బీఎస్సీ, బీకాం, ఎంకాం, ఎంసీఏ, ఎంబీఏ తదితర కోర్సులు చదివిన వారికి అవకాశాలు ఉంటాయి.

### ఫ్యాకల్టీలు

- ప్రీ ప్రైమరీ నుంచి విశ్వవిద్యాలయాల వరకు అనేక విద్యా సంస్థల్లో లక్షలాది ఉద్యోగాలు ఉంటాయి.
- ప్రీ ప్రైమరీ టీచర్, టీజీటీ, పీజీటీ, జేఎల్, డీఎల్/అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అడిషనల్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ తదితర అనేక రకాలైన ఉపాధ్యాయ కొలువులు ఉంటాయి. వీటికోసం
- డీఈడీ, బీఈడీ, పీజీ, పీహెచ్‌డీ వంటి కోర్సులు, కొన్నింటికి సెట్/నెట్ వంటి పరీక్షలు ఉత్తీర్ణులై ఉండాలి.
- కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, ఆర్మీ, ఏకలవ్య వంటి కేంద్రీయ విద్యాసంస్థలతోపాటు రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో, కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో టీచర్ కొలువులు భర్తీ నిరంతరం జరుగుతుంటాయి.

*మిగతా 6వ పేజీలో..*

**డా. మహ్మద్ హసన్**
సహాయ ఆచార్యులు
పోటీ పరీక్షల విశ్లేషకులు,
నిపుణులు
9908059234

